

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 31 జనవరి 2025 5 పేజీలు




# భార్యపై అనుమానంతో హతమార్చిన భర్త

## - హత్య చేసి చెరువులో పడేసి

## - అనుమానమే పెనుభూతమై

## - పోలీస్ అదుపులో భర్త



**సూర్య రెంజల్**

భార్య పై అనుమానం తోనే హతమార్చి, శవాన్ని గ్రామ చెరువులో పడవేసిన సంఘటన నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో చోటు చేసుకుంది. రాష్ట్రంలోని మీర్ పేట్ హత్య కేసు మరవక ముందే మరో దారుణం చోటు చేసుకుంది. బోర్గం గ్రామానికి చెందిన చీరడి స్వర్ణలత(38) అనే వివాహితను కట్టుకున్న భర్తనే కాల యముడు గా మారి గొంతుపిసికి చంపి వేసి, శవాన్ని గ్రామ శివారులో గల చెరువులో పడవేశాడు. హత్యను అనుమానం రాకుండా ఉండేందుకై, మంగళవారం రాత్రి సమయంలో చెరువులో పడి వేసి, బుధవారం కుటుంబీకులకు తప్పిపోయిందంటూ తెలిపి, పోలీస్ స్టేషన్లో తన భార్య కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశాడు. చెరువులో మహిళా మృతదేవం కనిపించడంతో స్థానికులు గ్రామస్తులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. సంఘటన స్థలానికి బోధన్ టౌన్ సిఐ విజయ్ బాబు చేరుకొని మృతదేహాన్ని జాలర్ల చేత బయటకు తీయించారు. మృతురాలి భర్త విచారించడం తో భార్యపై అనుమానం తోనే గొంతు నలిపి హత్య చేసి, అనుమానం రాకుండా ఉండేందుకై చెరువులో పడేసినట్లు ఒప్పుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. మృతురాలికి ఇద్దరమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ఆ ఏరియా సుపత్రికి తరలించి, చీరడి పోతన్నను అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

### చెరుకు అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా

# ప్రమాణస్వీకారం చేసిన ఇర్షాద్ ఉద్దీన్

## - పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని సదాశివ మండలంలోని స్థానిక మల్లన్న గుట్ట ప్రాంతంలో గల మర్కల్ అశోక్ గార్డెన్స్‌లో చెరుకు అభివృద్ధి కమిటీ (CDC) చైర్మన్గా ఇర్షాదుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరయ్యారు. చైర్మనగా ఇర్షాద్ఉద్దిన్ డైరెక్టర్లుగా పీర్ రెడ్డి & నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఫ్యాక్టరీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉంటుంది కానీ ఎప్పుడు కూడా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన ఏ ఒక్క నాయకుడు కూడా దీనికి ఛైర్మన్ కాలేదు. ఎమ్మెల్యే దీని కోసం 9 నెలలుగా సీఎం, మంత్రి తో వ్యక్తిగతంగా మాట్లాడి ఎంతో మందితో కొట్లాడితే ఈ పదవి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని 10 యేండ్లు వెనకకి నెట్టేసారు. ఇప్పుడిప్పుడే దారిన పెట్టున్నానని అన్నారు. చెరుఖు కు రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్నీ విధాలుగా రైతులకు సహాకరించాలని ఛైర్మన్‌కి, గాయత్రి షుగర్స్ యాజమాన్యానికి సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



### ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను

# పరిశీలించిన అదనపు కలెక్టర్

## - అస్వస్థతకు గురైన విద్యార్థుల పరిస్థితి పై ఆరా..

## - మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకుల పై ఆగ్రహం .

## - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను, గురువారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్న భోజనం వికటించి అస్వస్థత కు గురైన విద్యార్థుల పరిస్థితి గురించి పాఠశాల హెచ్ ఎం మాణిక్యం ను అడిగి తెలుసుకున్నారు. అలాగే అస్వస్థతకు గురైన వారితో కలిసి భోజనం చేసిన తోటి విద్యార్థులతో అదనపు కలెక్టర్ మాట్లాడి, భోజనం నాణ్యత లేక, వికటించి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలు అరా తీశారు. అంతకు (మిగతా 2లో)



# సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గురువారం రోజు కామారెడ్డి నియోజకవర్గనికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ (మిగతా 2లో)



# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

## - ఐ.డీ.ఓ.సీలో సంస్మరణ దినోత్సవం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం (మిగతా 2లో)



# సైన్స్‌తోనే దేశాభివృద్ధి- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**

సైన్స్ తోనే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య విద్యానికేతన్ లో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 85 సైన్స్ స్టాల్ లను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యంతో ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను కండ్లకు కట్టినట్లు చూపించడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండడం శుభ



పరిణామం అన్నారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్, ప్రిన్సిపల్ అశోక్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. సైన్స్ ఫెయిర్ ను తిలకించేందుకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నంద రమేష్, గజ్జల బిక్షపతి, రాజబాబు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి, రాజా బహదూర్ ట్రస్ట్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి, సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ అఖిలపక్ష నాయకులు, పట్టణవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సైన్స్ ఫేర్ లో - కంజర విద్యార్థికి ఉత్తమ పురస్కారం

**సూర్య - మోపాల్**

పుదుచ్చేరి లో ఈ నెల 21 నుంచి 25 వరకు జరిగిన దక్షణ భరత సైన్స్ ఫేర్ లో మోపాల్ మండల్ కంజర జెడ్పి హెచ్ ఎస్ విద్యార్థి నవదీప్ సాయి ఉత్తమ పురస్కారం ఎంపిక కావడంపై విద్యార్థిని ప్రాదా నోపాధ్యాయుడు గోపాల చారి, ఉపాధ్యాయులు అభినందించారు. గణిత వ్యక్తిగత విభాగంలో కర్ణాటక సైన్స్ అండ్ వారు అందించే ప్రత్యేక పురస్కారానికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థికి సహకరించిన గైడ్ టీచర్ గోపాల్ ను ప్రశసించారు. ఉపాధ్యాయలు వెంకట్, ఎం ఎస్ రాణి, క్రాంతికిరణ్, అరుణ శ్రీ, గౌరీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమ అమరవీరులకు ఘన నివాళులు

**సూర్య కామారెడ్డి**



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌సారథ్యంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అతివేగం, మద్యపానం సేవించి వాహనాలు నడపటం రోడ్ ప్రమాదాలకి ముఖ్య కారణం

**- జిల్లా రవాణా అధికారి, కె. శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా విద్యార్థులని ఉద్దేశించి రోడ్ ప్రమాదాలకి ముఖ్య కారణం ఏంటీ అని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పిన సాయి మరియు సన్నీ విద్యార్థులకి హెల్మెట్ ఇచ్చి సత్కరించారు.తదుపరి ప్రసంగిస్తు రోడ్ ప్రమాదాలకి అతి ముఖ్యమైన కారణం అతి వేగం, మద్యపానం చేసి వాహనం నడపటం అని చెబుతు మద్యం సేవించిన తరువాత ఎదురుగా వచ్చే వాహనాలు గుర్తించి ప్రతిచర్య తీసుకునే సమయం సాధారణ వ్యక్తి కన్న చాలా ఎక్కువగా ఉంటుంది. అని దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం అధికం అని భౌతిక నియమాలు ద్వారా విద్యార్థులకి అర్థమయ్యేలా వివరించారు. అవగాహనా కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి తో పాటు నూతనంగా నియమించిన ఎఎం వి ఐలు పాఠశాల హెచ్ మ్ గీత , రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ కారణంగా ఫ్లెక్సీల తొలగింపు

**సూర్య- బిక్కనూర్**



గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున మండల కేంద్రంలో పలు రాజకీయ పార్టీల నాయకులు వేసిన ఫ్లెక్సీలను గురువారం గ్రామపంచాయతీ సిబ్బందిచే తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు ఎలాంటి ఫ్లెక్సీలు, గోడ రాతలు రాయరాదని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**సూర్య- బిక్కనూర్**



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పోలీస్ స్టేషన్ లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, నాయకులు నరసింహారెడ్డి, గాల్ రెడ్డి, మల్యాల సుదర్శన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్సైలు ఆంజనేయులు, రామ్ చందర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రామేశ్వర్ పల్లెలో మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లె గ్రామంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పలు సేవలను అందించిన మాజీ ప్రజా ప్రతినిధులను శాలువా కప్పి మెమొంటోలను బహుకరించి సత్కరించారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎడ్ల రాజారెడ్డి,మాజీ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి, మాజీ ఎంపిటిసి మద్ది చంద్రకాంత్ రెడ్డి,మాజీ సిడిసి చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ రైతు సమన్వయ సమితి డైరెక్టర్ తక్కల్ల బాపు రెడ్డి, సిద్ధరామేశ్వర స్వామి దేవస్థాన కమిటీ డైరెక్టర్ మామిడి శ్రీనివాస్ రెడ్డి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ ఉపాధ్యక్షులు ఓల్లెపు శశి, సెక్రెటరీ నాగర్తి చిన్న భూమ్ రెడ్డి,ముఖ్య సలహాదారులు వినోద్ గౌడ్, డైరెక్టర్లు మామిడి మధు,కృష్ణంరాజు,కొండల్ రెడ్డి,సామల రాజేశ్వర్ రెడ్డి, పెద్దోల్ల రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి,పాలకేంద్ర అధ్యక్షుడు తక్కళ్ల రవీందర్ రెడ్డి,రెడ్డి సంఘ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి,సొసైటీ డైరెక్టర్ నాగర్తి రాము,అఖిలపక్ష నాయకులు,గ్రామ యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చికిత్స పొందుతు మహిళా మృతి

**సూర్య ,లింగంపేట్**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతు గురువారం మృతి చెందినట్లు లింగంపేట ఏఎస్సై ప్రకాష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి లింగంపేట్ మండలంలోని సజ్జన్నపల్లి గ్రామానికి చెందిన ముగురి రజిత 39 అనే మహిళ తన భర్తతో కలిసి ఈనెల 25 న సజ్జన్నపల్లి నుండి తన అవసరాల నిమిత్తం లింగంపేటకి వచ్చి తిరుగు ప్రయాణంలో సాయంత్రం 6 గంటలకు మెంగారం శివారులోని కరీంనగర్ పాల డైరీ ప్రాంతంలోని ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని మోటార్ సైకిల్ వాహనం అతివేగంగా ఆజాగ్రత్తగా గుద్దడంతో తీవ్ర గాయాలైన రజితను అంబులెన్సులో ఎల్లారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ తరలించి చికిత్సలు నిర్వహిస్తుండగా చికిత్స పొందుతు రజిత మృతి చెందిన అన్నారు. మృతురాలి భర్త ముగురి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోని పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఇప్పటివరకు చాలామందికి సీఎం చెక్కుల పంపిణీ చేసినట్లు ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే తప్పకుండా ముందుకు రావాలని మా సహకారం ప్రభుత్వం నుండి కచ్చితంగా లభిస్తుందని పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్.

(మొదటి పేజీ తరువాయి)

ముందే పాఠశాలకు చేరుకున్న ఇంచార్జి జిల్లా విద్యాశాఖాధికారి బలరాం, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని డాక్టర్ శిరీష ను , భోజనం వికటించడానికి గల కారణం తెలుసుకున్నారు. ఈ లోగా స్థానిక ఆర్డీఓ మన్నె ప్రభాకర్ అక్కడికి చేరుకుని అదనపు కలెక్టర్ కు విద్యార్థుల పరిస్థితి గురించి వివరించారు. ప్రమాదం లేదని, అందరూ కోలుకున్నారని తెలిపారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మధ్యాహ్న భోజన వంటశాల, స్టాక్ రూం ను ఆర్డీఓ మన్నె ప్రభాకర్, ఎం ఈ ఓ, వెంకటేశం, హెచ్ ఎం మాణిక్యం తో కలిసి పరిశీలించారు. విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం వల్ల పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక ఎస్సీ, బిసి బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎంఈఓ ఎవి. వెంకటేశం వివరించారు. వెంటనే వంట ఏజన్సీ నిర్వాహకులను తొలగించి, నూతన ఏజన్సీ నిర్వాహకులను ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే మెనూ ప్రకారం అందించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎంఈఓ వెంకటేశంకు కు ఆదేశించారు. మధ్యాహ్న భోజనం తయారులో నాణ్యత తో పాటు పరిశుభ్రంగా తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ ఎం మాణిక్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ మన్నె ప్రభాకర్, ఇంచార్జి డీ ఈ ఓ బలరాం, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని డాక్టర్ శిరీష, ఎం ఈ ఓ ఎవి. వెంకటేశం, పాఠశాల హెచ్ ఎం మాణిక్యం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల రక్షణ కోసం నూతన చట్టాలను తెలుసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



పిల్లల రక్షణ కోసం ఉన్న నూతన చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, జిల్లా మహిళా సాధరికత కేంద్ర కోఆర్డినేటర్ శిరీష చెప్పారు. గురువారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నివారణ, ఫోక్సో చట్టం, ఇతర నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు బాల్య వివాహాలపై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సౌందర్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, డ్రగ్స్ కమ్యూనిటీ ఎడుకేటర్ సుమన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**సూర్య- బిక్కనూర్**



కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ వైద్య ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని మండల ఇన్చార్జి వైద్యురాలు దివ్య కోరారు. గురువారం కుష్టు వ్యాధి నివారణపై మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రజలకు అవగాహన కల్పించి, వ్యాధి నివారణకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం హేమలత, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ వైభవంగా నేషనల్ బుక్ ట్రస్ట్ సంచార పుస్తక ప్రదర్శన ప్రారంభం

**సూర్య ఇందూరు**

నిజామాబాద్‌లో గురువారం నాడు శ్రీరామకృష్ణ విద్యానికేతన్ ప్రాంగణంలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా సంచార పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా నిజామాబాద్ మండల విద్యాశాఖ అధికారి ఎం సాయి రెడ్డి విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జరిగినటువంటి కార్యశాలలో శ్రీ సాయి రెడ్డి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు సంస్కారవంతమైన జీవితాలను ఏర్పరచుకుంటారని, మంచి పుస్తకం 100 మంది మంచి మిత్రుల కంటే గొప్పదని పిల్లలకు పుస్తకాలను చేరువగా చేయడానికి ఎన్.బి.టి. చేస్తున్నటువంటి కృషి చాలా గొప్పదని పిల్లలందరినీ పుస్తకాలు చూసి ఆదరించి గౌరవించి చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొని ఇందూరు జిల్లా




బాల సాహిత్య వేదిక సహకారంతో ఏర్పాటు చేసిన కవితా-కథా రచన కార్యశాలను ప్రారంభించిన ప్రముఖ కవి వి.పి. చందన రావు విద్యార్థులకు పుస్తకాలు దారిదీపాలు లాగా నిలబడతాయని, మంచి అవకాశం ఈ పుస్తకాల రూపంలో నిజాంబాద్ జిల్లాకు అందిందని, పుస్తకాల ప్రేమికులైన వారు అందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పుస్తకాలను కొనుగోలు చేయాలని, పుస్తక ప్రచారాన్ని గౌరవించాలని పిలుపునిస్తూ విద్యార్థులు కూడా కవితారచన కార్యశాలలో పాల్గొని అనుభవజ్ఞులైన కవులు అందించే సూచనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాస్ చారి, యాజమాన్యం శశిరేఖ, మధుసూదన్ చారి, తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లాటికర్ రాము, తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక సహకారంతో ఏర్పాటుచేసిన కవితా కథా రచన కార్యశాలలో విద్యార్థులకు కవితా రచన మెలకువలను ప్రముఖ కవులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, కథా రచనలో మెలకువలను దేశముఖ్ ప్రవీణ్ కుమార్ శర్మ విద్యార్థులకు వివరించారు. వందమందికి పైగా విద్యార్థులు కార్యశాలలో పాల్గొన్నారు. పరిక్రమ వివరాల కోసం 9703396965, 9711729977 నెంబర్లను సంప్రదించగలరు.

## కేంద్ర సహాయ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య మోర్తాడ్**



తెలంగాణ సాధించడం కోసం నిద్రాహారాలు మాను కొని, పోరాటమే ఊపిరిగా, ఉద్యమాన్ని నడిపిన మహానుభావుడైన కీర్తిశేషులు ప్రజా గాయకుడు గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వకూడదు అని బహిరంగంగా వ్యాఖ్యానించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనలు వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం దళిత సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం, సమాజ్ పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నినాదాలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్‌కు నివాళులు అర్పించిన అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉండి ఇష్టానుసారంగా మాట్లాడి తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బండి సంజయ్ ను పార్లమెంటు నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పాట ద్వారా ప్రజలను చైతన్య పరిచి ఎన్నో వేదికల ద్వారా తన గలాన్ని వినిపించి తెలంగాణ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న గద్దర్ ను అవమాన పరచడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసు కొని తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంఘం నాయకులు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మల్లూరి రాజారాం, జాంబవ చాంబర్, మామిడి గంగాధర్, ఉమేష్ మహారాజ్, అంగులీ మాలాజీ, పులి శేఖర్, బండి సాగర్, బోడ గణేష్, మామిడి రాజేందర్, కుందన రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి విగ్రహానికి వినతి పత్రం అందజేత

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలంలోని పోసానిపేట గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ శాసన సభ్యులు జాజాల సురేందర్ గార్ల ఆదేశానుసారంగా పోసానిపేట గ్రామంలో మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనలో చేసిన దగా కోరు 420 హామీల అమలుపై మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి గాంధీకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టంకరి రవి, ఉప సర్పంచ్ సుతారి నరేష్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సిహెచ్ తిరుపతి, పార్టీ ఉపాధ్యక్షులు తెడ్డు దినేష్, మాజీ విడిసి అధ్యక్షులు సుద్దాల లింగం, మోషన్ పూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సత్య రాజు, మాజీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, శ్రీనివాస్, గోకుల్, తాండ పార్టీ అధ్యక్షులు బాల్య నాయక్, అర్జున్, జిల్లా గిరిజన నాయకులు లింబాద్రి నాయక్, రైతుబంధు మెంబర్స్ పోతుల రాజేందర్ బండి రాములు, పార్టీ సీనియర్ నాయకులు టంకరి రాజేందర్, మూదం బాలరాజు, చాకలి నారాయణ, బాలయ్య, శివరాజ్, కమ్మరి బాలరాజ్, తాడ్వాయి గంగరాజు, బండి మల్లయ్య, చిందం కృష్ణ, గాండ్ల రవి, కనుగొందుల చింటూ, తెడ్డు రాజు, రంజిత్ రెడ్డి, కాకామల్ల బాలమల్లు, ధరణి బాలమల్లు, పల్లె బీరయ్య, గూగుల్ తాండ, మోషన్ పూర్, రంగం పేట విడిసి అధ్యక్షులు రవి గౌడ్ పోసానిపేట్ నాలుగు గ్రామాల రైతులు పార్టీ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి విజయ్ సేన రెడ్డికి పోలీసుల గౌరవ వందనం

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని రాఘవపల్లి గ్రామంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి విజయ్ సేన రెడ్డికి గురువారం పోలీసులు గౌరవ వందనం చేశారు. హైకోర్టు జడ్జి విజయ్ సేనారెడ్డి కూతురు డాక్టర్ అఖిల వివాహ కార్యక్రమంలో భాగంగా రాఘవ పల్లి గ్రామంలో పోచమ్మ పండుగను నిర్వహించారు. ఈ పోచమ్మ పండగకు హైకోర్టు జడ్జి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక, ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాసులు, సిఐ రవీందర్ నాయక్, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎస్సై మల్లారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు హైకోర్టు జడ్జికి గౌరవ వందనం చేశారు. రాఘవపల్లి గ్రామానికి హైకోర్టు జడ్జి వెళుతుండగా ఆయన బాల్య మిత్రులు నాగిరెడ్డిపేట మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, ఆయన సోదరుడు ప్రవాస భారతీయుడు రమేష్ రెడ్డిలు నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో జడ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం...!!!!

**సూర్య ముప్కాల్**



ప్రముఖ పారిశ్రామిక వేత్త, చిట్టాపూర్ వాస్తవ్యులు ఏనుగు దయనంద్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను గురువారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలోని “భూదేవ్ ఇండోర్ స్టేడియం” లో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీడా నిర్వహణలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, తెలుగు టైటాన్స్ కోచ్ జగ్మోహన్ మాట్లాడుతూ ఏనుగు దయనంద్ రెడ్డి క్రీడా నిర్వహణల కోరకు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు ఎన్నో విధాలుగా పూర్తి సహాయ సహకరలు అందించారని కొనియాడారు. భోజనాలనంతరం క్రీడా పోటీలు మొదలయ్యాయి. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు అంద్యాల లింగయ్య, కె.గంగాధర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిద్ద రమేష్, రిటైర్డ్ వ్యాయమ ఉపాధ్యాయులు ఉమామహేశ్వర రావు, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు అంజయ్య, గోపీనాథ్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజ్ కుమార్, మల్లేష్ గౌడ్, ప్రసాద్, సంజీవ్, భూపతి, మధు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామపరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఆర్కిడ్స్ విద్యార్థులు

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి జిల్లాలోని ఆర్చిడ్స్ పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సందర్భంగా ప్రిన్సిపల్ గోవర్ధన్ రెడ్డి వారిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిలో అమర్ తేజ, దీప్తి,మధుప్రియ,బిందు శ్రీ, ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిని ప్రోత్సహించడం జరిగిందని ఇలాంటి అవకాశాలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని తెలియజేస్తూ ఎంపికైన విద్యార్థులకు జ్ఞాపికలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి డైరెక్టర్ సదాశివరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, పి ఈ టి లు సంతోష్ కుమార్,సరిత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సూర్య రెంజల్**



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనటువంటి చెక్కులను అందించినట్లు మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు నాగభూషణ్ రెడ్డి తెలిపారు. గురువారం రెంజల్, కూనేపల్లి గ్రామాలలో నిరుపేదలైనటువంటి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైనటువంటి చెక్కులను బాధితులకు అందించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, మాజీ ఎంపిటిసి సాయిలు, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, డైరెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకట్, కాంగ్రెస్ నాయకులు ఇంద్రారెడ్డి, సాయ గౌడ్, సల్మాన్, సాయిలు, సమీ తదితరులు ఉన్నారు.

## కుష్టి వ్యాధి పై ప్రతిజ్ఞ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కుష్టి వ్యాధిపై ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. పంచాయతి కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి కుష్టి వ్యాధి పై ప్రతిజ్ఞ చేయించారు. నా కుటుంబములో లేదా పొరుగువారిలో లేదా కమ్యూనిటీలో ఎవరికైన చర్మం పై స్పర్శ కొల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు తెలియక పోయినట్లైతే, లేదా కుష్టు వ్యాధి కారణంగ కనిపించే అంగ వైకల్యము ఎర్పడినవారిపట్ల శ్రద్ధ వహిస్తానని మరియు వారి నివాసానికి సమీపంలో ఉన్న ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచనలనిస్తానని మహాత్మా గాంధీ గారి వర్ధంతి రోజు కార్యక్రమంలో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. నా సొంత కుటుంబ సభ్యుల లాగా భావించి, వారికి నేను ప్రేమతో చికిత్స చెస్తానని మరియు ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించెలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను. కుష్టు వ్యాధి పూర్తిగ నయమవుతుంది. సత్వర చికిత్స వలన అంగ వైకల్యాలను నివారించవచ్చు. మరియు కుష్టు వ్యాది సాకిన వ్యక్తుల పై వివక్ష చూపరాదు. కుష్టు వ్యాధికీ సంబందించిన ఇలాంటి సందేశాలను సమాజంలో వ్యాప్తి చెస్తాను. మహాత్మా గాంధీ కలలు కన్న విధంగ, సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చెస్తున్నాను. ఈ కార్యక్రమంలో పంచాయత్ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, ఏఎన్ఎం సుజాత, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా క్రీడాకారినిని అభినందించిన పాఠశాల యాజమాన్యం

**సూర్య మోపాల్**




మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాలకు చెందిన బదావత్ లాస్య శ్రీ ఎస్ జీ ఎఫ్ 68 వ సెపక్ తక్రా జాతీయ స్థాయి టోర్నమెంట్ పాల్గొన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడలో ఈ నెల 24 నుండి 27 వరకు జరిగాయి. లాస్య శ్రీ చూపిన ప్రతిభను పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య అభినందించారు. చైర్మన్ శమంతా ఇలాంటి ఆటలు ఆడడం వల్ల విద్యార్థుల్లో ఐకమత్యం, పోటీతత్వం పెరుగుతుందని, విద్యార్థుల వికాసానికి బంగారు బాట కాగలవని అభినందించారు. పాఠశాల ప్రధానాచార్యులు పవన కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, జ్యోతి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# బోధన్‌లో టియుసిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

**సూర్య బోధన్**



సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు అందరికీ నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని, ప్రతి నెల మొదటి వారంలో వేతనాలను చెల్లించాలని, పిఆర్‌సి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికులకు పనిముట్లను రక్షణ కవచాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో ధర్నా చేసి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ రాష్ట్ర నాయకులు బి మల్లేష్ మాట్లాడుతూ 129 మున్సిపాలిటీలు, 17 కార్పోరేషన్లలో 60 వేల మంది కాంట్రాక్టు / ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారని 2021 పిఆర్సి నివేదిక జీవో 60 ప్రకారం వేతనాలు అందుతున్నప్పటికీ ఈ మూడు సంవత్సరాల కాలంలో ధరలు విపరీతంగా పెరిగినందున కార్మికుల జీతాలు పెరగనందున చాలీ చాలని వేతనాలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2016లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒకే రకమైన పనికి ఎక్కువ తక్కువ జీతాలు ఇవ్వరాదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికులకు రావలసిన పిఆర్సి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికుల జీతాల నుండి కట్టు చేస్తున్న పీ.ఎఫ్, ఈఎస్ఐ డబ్బులను సక్రమంగా చెల్లించాలని అలా చెల్లించకపోవడంతో కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ పొందలేకపోతున్నారని అట్లాగే కేవైసీ పెండిరగ్ ఉంటే సరిచేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. వేతనాల చెల్లింపు చట్టం ప్రకారం ప్రతి నెల 10 వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీ రెండు నెలలు మూడు నెలలు వేతనాలు బకాయిలు ఉంటున్నాయని అలా కాకుండా ఎప్పటికప్పుడు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు పనిముట్లు రక్షణ కవచాలు ఇవ్వాలని కార్మికులను వేధింపులకు గురి చేయకూడదని బి. మల్లేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్, పెద్ద గంగా మణి, పీ. భూమయ్య, యు. శివకుమార్, గాబ్రియేల్, గోపి, జి. రాజు, మరియమ్మ, జి. గంగాధర్, బి. రాజు, టీ. పోశెట్టి, ఎం. అబ్బయ్య, వి అశోక్, నవాబ్, సత్యనారాయణ, పవన్‌లతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా చదివే

**- మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్**

**సూర్య,లింగంపేట్**





విద్యార్థుల భవిష్యత్తుకు చదువే భరోసా అని మండల క్లస్టర్ రిసార్స్ పర్సన్స్ సత్యనారాయణ,పడమటి రాజులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గురువారం లింగంపేట్ మండలంలోని భవానిపేట్,పరుమళ్ళ గ్రామంలో బడి బయట పిల్లల సర్వే చివరి రోజు భాగంగా నిర్వహించారు. భవానిపేట్ గ్రామం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు గత కొంతకాలంగా బడి మానిచేసినట్లు గుర్తించి బడి మానివేయడానికి గల కారణాలను తల్లి, దండ్రులను అడుగగా కుటుంబ పరిస్థితులు వలన బడి మానివేసినట్లు చెప్పడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చదువుకోవడం వలన ఉద్యోగ అవకాశాలతో విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందని ప్రధానోపాధ్యాయులు మదన్మోహన్ రెడ్డి విద్యార్థుల తల్లి, దండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను బడికి పంపిస్తామని తల్లి,దండ్రులు తెలిపారని అన్నారు. అదేవిధంగా పరుమళ్ళ గ్రామంలో చాకలి ధనుష్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి పాఠశాలకు గైరాజరవుతున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్ తెలపడంతో విద్యార్థిని ఇంటికి క్లాస్ రిసోర్స్ పర్సన్ పడమటి రాజు వెళ్లి విద్యార్థి తల్లికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇన్ని రోజుల నుండి పాఠశాలకు ఎందుకు రాలేదని అడిగితే ఆరోగ్య సమస్య ఉండడం వలన రాలేకపోయానని విద్యార్థి చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గయ్య, రమేష్, ప్రసాద్,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాలో ఇద్దరు మహిళలను కాపాడిన తెలంగాణ వాసులు

**సూర్య కామారెడ్డి**

మహా కుంభమేళాలో అనిల్నందు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రయాగరాజ్ నందు జరుగుతున్న మహా కుంభమేళా సందర్భంగా మౌని అమావాస్య రోజు అక్కడికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు అమృత స్నానాలు చేయడానికి తండోప తండాలుగా రావడం జరిగింది. అమృత ఘడియలలో స్నానం చేయాలనే ఆత్రుతతో లక్షలాదిమంది భక్తులు బార్కెట్లు తోసుకొని వెళుతున్న సందర్భంగా పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోగా వందల మంది అస్వస్థకు గురిఅవ్వడం జరిగింది. ఈ తొక్కిసిలాట సందర్భంగా భక్తుల మధ్య నలిగిపోతున్న ఇద్దరు మహిళలను మన హైదరాబాద్ ప్రాంతానికి చెందిన భక్తులు 'అరుణాచలం ఆత్మ బంధువుల వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ హైదరాబాద్ వాస్తవ్యులు తెలుగు టీవీ డిజిటల్ మీడియా ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ అయిన గండు మూర్తి అలాగే కామారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్రహ్మానంద రెడ్డిలు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, తిరుమలరావు, సంజయ్ మరియు రామకృష్ణ గార్లు ప్రాణాలకు తెగించి ఆ భక్తులను ప్రాణాలను ప్రమాదకర పరిస్థితుల నుండి ప్రాణాలకు తెగించి వారిని కాపాడినందుకు పలువురు అభినందించడం జరిగింది. ఈ వార్తను జాతీయ పత్రికలు నేషనల్ టైమ్స్ చానల్ వారు ప్రశంసించడం జరిగింది. ఆపదలో ఉన్నప్పుడు సాటి మనిషిగా మేము ప్రాణాలకు తెగించి స్పందించడం జరిగింది. అని 'అంతేగాని మా గొప్పతనం ఏమీ లేదని చెప్పడం జరిగింది.

## మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపిన కార్మికులు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ మండలంలో గురువారం నాడు బాన్సువాడ ప్రభుత్వ ఎంసిఎచ్ హాస్పిటల్ ముందు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని హాస్పిటల్ కార్మికులు మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న సెక్యూరిటీ పేషంట్ కేర్ శానిటేషన్ కార్మికులకు రావలసిన నాలు గు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులకు పని భద్రత కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీన జీతా లు చెల్లించాలని, జాతీయ పండుగ సెలవులు ఇవ్వాలని మేటర్నిటీ సెల వులు కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని ఆయన తెలిపారు అలాగే తొలగించిన ఇద్దరు మహిళా కార్మికులను వీధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సంతోష్ గౌడ్, రేణుక, సయ్యద్ కమర్ అలీ, సురేఖప్రేమ్ సింగ్, కళ్యాణి, జైల్ సింగ్, సంగీత, రాజేశ్వరి, శంకర్, గంగారాం, నాగ రాజు, సుశీల, అనసూయ,నరసవ్వ పాల్గొన్నారు.

## త్యాగధనులకు నివాళులు

**- రెండు నిమిషాల మౌనం పాటించిన పోలీసులు, అదనపు ఎస్పి నర్సింహారెడ్డి**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా ఎస్పి సి.హెచ్. సింధు శర్మ, ఆదేశానుసారంగా నేడు జిల్ల పోలీస్ కార్యాలయంలో ఉదయం 11 గంటల సమయంలో జిల్లా అద నపు ఎస్పి(అడ్మిన్) కె. నరసింహ రెడ్డి ఆద్వర్యంలో 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదన పు ఎస్పినరసింహారెడ్డిమాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి,పోరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమర వీరుల జ్ఞాపకార్ధం కోసం స్మరించుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నేడు వారికి 2 నిమిషాల మౌనం పాటించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ అప్సర్, ఆఫీస్ సూపరింటెండెంటులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు తిరుపతయ్య, జార్జ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, కృష్ణ, పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది హాజరు అయినారు.

## 420 హామీలు వెంటనే అమలుపర్చలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ శ్రేణులు

**సూర్య కామారెడ్డి**



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, BRS పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆదేశానుసారం కామారెడ్డి పట్టణంలోని గాంధీ గంజ్ ఆవరణలో గల గాంధీజీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చి ఇచ్చిన హామీలను అమలుపర్చక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కుంబాల రవి యాదవ్, మాజీ కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మీనారాయణ, పోలీస్ కృష్ణాజీరావ్, రైతు బంధు కమిటీ మండల అధ్యక్షులు నిట్టు లింగారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సబావత్ మోహన్ కుటుంబాన్ని, బానాపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగలి సంజీవ్ తల్లి మంగలి పద్మ మృతి చెందడంతో వారి కుటుంబాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ పరామర్శించారు. గురువారం ముస్తాపూర్, బానాపూర్ గ్రామాలకు వెళ్లి వారి మరణాలకు గల కారణాలు అడిగి తెలుసుకొన్నారు. వీరి వెంట లింగంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎల్లమయ్య, నాగరాజు,అట్టెం శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్,రామగౌడ్,రామకృష్ణ గౌడ్, యాదుల్,రవి రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ఎమ్మార్పీఎస్**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా వివిధ గ్రామాల నుండి మండలాల నుండి ఫిబ్రవరి 7 తారీఖు రోజున లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి MRPS కార్యకర్తలు మరియు నాయకులు మాదిగ ఉపాధ్యాయులు పత్రిక విలేకరులు,లాయర్లు,, విద్యార్థులు, కుల పెద్ద మనసులు అక్కలు అన్నలు తమ్ముడు అందరూ ఇంటి నుండి ఇద్దరు చొప్పున డప్పు తీసుకొని తరలి వచ్చి విజయవంతం చేయగలరని కామారెడ్డి తరఫున ధన్యవాదములు తెలిపారు.

## విద్యార్థులకు స్పీకింగ్ స్కిల్స్ ప్రాక్టీస్రేషన్ లో పాల్గొన్న ఆర్కే కళాశాలల చైర్మన్ డాక్టర్ జైపాల్ రెడ్డి

**- విఆర్‌కె విద్యార్థులకు స్పీకింగ్ స్కిల్స్ ప్రాక్టీస్ సెషన్**

**సూర్య కామారెడ్డి**



స్థానిక వి ఆర్ కే జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌ని పెంపొందించ డానికి ఇంగ్లీషులో జస్ట్ ఎమినిట్ జామ్ రౌండు ప్రాక్టీస్ సెషన్ నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు తగు సూచనలు చేసి సమర్థ వంతంగా మాట్లాడేలా విషయం పైన అవగాహన కలిగించారు. అనంతరం ప్రతి విద్యార్థి వారు ఎంచుకున్న అంశంలో ఒక్క నిమిషం పాటు తడబడ కుండా మాట్లాడేలా కార్యక్రమం నిర్వహించారు. చక్కగా మాట్లాడిన విద్యా ర్థులను అభినందించారు. భవిష్యత్తులో సబ్జెక్టు నాలెడ్జ్‌తో పాటు కమ్యూని కేషన్స్ యొక్క ఆవశ్యకత ఎంతో ఉందని దానికి అనుగుణంగానే ఇంటర్మీ డియట్ ఇంగ్లీషులో ప్రాక్టికాల్స్‌లో భాగంగా స్పీకింగ్ స్కిల్స్ మరియు జామ్ రౌండు ఉంటాయని, దీన్ని వినియోగించుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని ఆర్కే సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ నవీన్, ప్రిన్సిపల్ శంకర్, వైస్ ప్రిన్సిపల్ శివాజీ రావు, ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీవాణి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**సూర్య, కామారెడ్డి**

ఎల్లారెడ్డి, పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మాణిక్యంను సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 20 మంది వరకు విద్యార్థులు అస్వస్థత గురైన విషయం తెలిసిందే. వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించిన అధికారులు వారు కోలుకుంటున్నట్టు తెలిపారు. గురువారం విద్యార్థులను ఎలా రెడ్డి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్గా గురువారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం



భోజనం వికటించిన విషయం తెలుసుకొని జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రభుత్వ పాఠశాల ఉపా ధ్యాయుడిపై చర్యలకు ఆదేశించారు. దాంతో జిల్లా విద్యాశాఖ అధికారిఅదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధానోపా ధ్యాయుడు మాణిక్యంను సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసినట్లు విశ్వసనీయ సమాచారం..?

## భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

**- ఎస్సై బొజ్జ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగం గా.ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ స్థానిక ఎల్లారెడ్డి బాన్సువాడ రహదారి లో ప్రయాణికులకు, పుష్పగుచ్చాలు అందజేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు బయటికి వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమకోసం వేయికళ్లతో ఇంటి దగ్గర ఎదురు చూస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అధిక వేగంతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించా లని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడిపేట ప్పుడు సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వద్దని, లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ కొరకు స్థలం కేటాయించాలని వినతి

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయిం చాలని కోరుతూ తహసీల్దార్ షబ్బీర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు గురువారం అక్రిడేషన్ ప్రింట్, ఎలక్ట్రానిక్ యూనియన్ల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని తహసీల్దార్ కు ఇవ్వడం జరిగింది. వినతి పత్రం స్వీకరిం చిన తహసీల్దార్ స్థలాన్ని కేటాయించేందుకు ఆర్మూర్ ఆర్డీవోకు సిఫారసు చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అక్రిడేషన్ యూనియన్ అధ్యక్షులు వార్త రాజు, ఉపాధ్యక్షులు ఉడుత మహేష్, కార్యదర్శి గంట భాగేష్, క్యాషియర్ గొల్లపల్లి మురళి, సభ్యులు మంద గోవర్ధన్, రావూట్ల సతీష్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు తుమ్మ రవిందర్, సయ్యద్ ఆతరుద్దీన్ పాల్గొన్నారు.

## అయోధ్యకు యువకుల పాద యాత్ర

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలంలోని బాచన్ పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కాలి నడకన అయోధ్యకు బయలు దేరారు. గ్రామానికి చెందిన దొంతుల తిరుపతి, ఎల్లుల్ల రఘుపతి గురువారం ఉదయం ఐదు గంటలకు గ్రామం నుండి పాదయాత్రను ప్రారంభించారు. అయోధ్య రాములోరి దర్శనానికి పాదయాత్ర గా వెళుతున్న వీరికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. యువకుల పాదయాత్ర విజయ వంతం అయ్యేలా రాములోరు శక్తిని ప్రసాదించాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని వేడుకున్నారు.

## బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలేవి మహాత్మా

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం**

**సూర్య,లింగంపేట్**



బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ ఆరోపించారు.మహాత్మ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు 420 రోజు లైనా నెరవేర్చడం లేదని నిరసిస్తూ గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, స్థానిక మాజీ ఎమ్మెల్యే సురేందర్‌ల ఆదేశాల మేరకు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులకు ప్రిన్సిపల్ రఫత్ చేతుల మీదుగా దుప్పట్ల పంపిణి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు మంజూరైన దుప్పట్లను పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం కోసం పాం శాలలో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహా రంతో కూడిన భోజనంతోపాటు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం లో బోధన, స్కూల్, స్పోర్ట్స్ యూనిఫారాలు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, కాస్మోటిక్ కిట్లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సి డి సి చైర్మన్ ను సన్మానించిన నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య నాగిరెడ్డి పేట్**



కామారెడ్డి జిల్లా నూతన సి డి సి చైర్మన్ గా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ ఇర్షాదుద్దీన్‌ను నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఓ మంచి నాయకుడికి సి డి సి చైర్మన్గా నియమించినందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్, ఏఎంసి డైరెక్టర్ నాగేశ్వర్, యూత్ లీడర్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్స్ ను అభినందించిన జిల్లా ఎస్పీ

**సూర్య రాజంపేట**



రాజంపేట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఇద్దరు హెూంగా ర్డ్స్ వి భాస్కర్ & శ్రీహరి గడిచిన సంవత్సరం కామారెడ్డి జిల్లాలో ఉత్తమ సేవ అందించినందుకు ఎస్పీ సింధు శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రం మరియు అభినందించడం జరిగింది.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఆర్కిడ్స్ విద్యార్థులు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని ఆర్చిడ్స్ పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపికైన సంద ర్భంగా ప్రిన్సిపల్ గోవర్ధన్ రెడ్డి వారిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిలో అమర్ తేజ, దీప్తి,మధుప్రియ,బిందు శ్రీ, ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిని ప్రోత్సహించడం జరిగిందని ఇలాంటి అవకాశాలను ప్రతి విద్యార్థి వినియో గించుకోవాలని తెలియజేస్తూ ఎంపికైన విద్యార్థులకు జ్ఞాపికలతో అభినందిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి డైరెక్టర్ సదాశివరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, పి ఈ టి లు సంతోష్ కుమార్,సరిత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సూర్య రెంజల్**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన టువంటి చెక్కులను అందించినట్లు మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు నాగభూషణ్ రెడ్డి తెలిపారు. గురువారం రెంజల్, కూనేపల్లి గ్రామాలలో నిరుపేదలైనటు వంటి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైనటువంటి చెక్కులను బాధితులకు అందించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, మాజీ ఎంపిటిసి సాయిలు, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, డైరెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకట్, కాంగ్రెస్ నాయకులు ఇంద్రారెడ్డి, సాయ గౌడ్, సల్మాన్, సాయిలు, సమీ తదితరులు ఉన్నారు.

## కుష్టి వ్యాధి పై ప్రతిజ్ఞ

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రం లో గ్రామపంచాయతీ కార్యా లయంలో కుష్టి వ్యాధిపై ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టా రు. పంచాయతి కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి కుష్టి వ్యాధి పై ప్రతిజ్ఞ చేయించారు.నా కుటుంబములో లేదా పొరుగువారిలో లేదా కమ్యూనిటీలో ఎవరికైన చర్మం పై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు తెలియక పొయినట్లైతే, లేదా కుష్టు వ్యాధి కారణంగ కనిపించే అంగ వైకల్యము ఎర్పడినవారిపట్ల శ్రద్ధ వహిస్తానని మరియు వారి నివాసానికి సమీపంలో ఉన్న ఏదైనా ప్రభు త్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచనలనిస్తానని మహాత్మా గాంధీ గారి వర్ధంతి రోజు కార్యక్రమంలో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను.నా సొంత కుటుంబ సభ్యుల లాగా భావించి, వారికి నేను ప్రేమతో చికిత్స చెస్తానని మరియు ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించెలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను. కుష్టు వ్యాధి పూర్తిగ నయమవు తుంది. సత్వర చికిత్స వలన అంగ వైకల్యాలను నివారించవచ్చు. మరియు కుష్టు వ్యాది సాకిన వ్యక్తుల పై వివక్ష చూపరాదు. కుష్టు వ్యాధికీ సంబందించిన ఇలాంటి సందేశాలను సమాజంలో వ్యాప్తి చెస్తాను.మహాత్మా గాంధీ కలలు కన్న విధంగ, సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చెస్తున్నాను. ఈ కార్యక్రమంలో పంచాయత్ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, ఏఎన్ఎం సుజాత, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా క్రీడాకారినిని అభినందించిన పాఠశాల యాజమాన్యం

**సూర్య మోపాల్**

మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాలకు చెందిన బదావత్ లాస్య శ్రీ ఎస్ జీ ఎఫ్ 68వ సెపక్ తక్రా జాతీయ స్థాయి టోర్నమెంట్ పాల్గొన్నది.